# శిరిగిరి బైరాగి ఉరఫ్ భానుప్రసాద్



శిరిగిరి బైరాగి ఉరఫ్ భానుప్రసాద్ వడ్డెళ్ళ ఆదెమ్మ వీరయ్య దంపతులకు జన్మించారు. వడ్డెళ్ళ శేషయ్య వీరు అన్నదమ్ములు. ముగ్గురు చెల్లెళ్లు గలరు. వీరిని శిరిగిరి చిన్న వెంకయ్య గారు పిల్లలు లేని కారణంగా దత్తు తీసుకొని వారి ఆస్తి ఇచ్చారు.

వీరు 10 వ తరగతి వరకు చదువుకున్నారు. పేరయ్య గారి పాఠశాల ప్రస్తావనను సమర్ధించి వ్యవస్థాపక సభ్యులుగా చేరి పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. వీరు పాఠశాల కమిటీలో మొదటి అధ్యక్షులుగా ఉండి పాఠశాల వ్యవస్థాపనలో ముఖ్య భూమిక పోషించారు. తిరిగి 14.10.1999 లో అధ్యక్షులుగా ఎన్నుకోబడి వారు చనిపోయేవరకు కొనసాగారు. వారి కాలంలో పాఠశాల పూర్వ విద్యార్థి, నెప్పల సుబ్బారాయుడు గారు ఉత్తరం వైపు ముందున్న భవనాన్ని నిర్మించి ఇచ్చారు.

వీరు గ్రామ సర్పంచిగా కూడా ఎన్నుకోబడి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు.

వీరికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి. రెండవ అబ్బాయి శోభన్ కుమార్ ఒంగోలులో ఆటో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నారు. వెంకటేశ్వరరావు మరియు శ్రీనివాసరావు చేకూరపాడులో స్థిర నివాసముంటున్నారు. కుమార్తె సుశీలను మద్దిరాలపాడు నివాసి చెల్లెలి కుమారునికిచ్చి పెళ్లి చేశారు.